# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 20-04-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది.**
2. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**
3. **రాష్ట్రం నుంచి ఈ ఏడాది 1,630 మంది హజ్ యాత్రికులు బయలుదేరుతున్నారని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు.**
4. **ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.**

==========================

రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ ఉదయం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ రోజు నుంచి మే 15 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, హెల్ప్‌లైన్ సెంటర్ల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్లు https://cse.ap.gov.in, https://apdsc.apcfss.in నందు అందుబాటులో ఉంచారు.

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడి పనితీరు ప్రశంసనీయమన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు.

కాగా ...తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకులను తెలుగు రాష్ట్రాల్లో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, టీడీ జనార్దన్, వర్ల రామయ్యతో సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..

..వాయిస్..28 సెకన్లు

కాగా.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

----------------------------

ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ ఏడాది 1,630 మంది హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని, వారందరికీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖల సమన్వయంతో యాత్రికులకు ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యాత్రకు సంబంధించి ఏర్పాట్లపై రెండు ప్రభుత్వాల సమన్వయ కమిటీ తెలంగాణ సచివాలయంలో నిన్న సమావేశమైంది. రాష్ట్ర మంత్రి ఫరూక్, తెలంగాణ మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు కావాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

----------------------------

ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఈరోజు  ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఏసుక్రీస్తు పునరుత్థాన జ్ఞాపకార్థం జరుపుకునే క్రైస్తవ పండుగ ఈస్టర్. వసంతం మొదలైన తర్వాత మొదటి పౌర్ణమి తర్వాత వచ్చే ఆదివారం నాడు ఈస్టర్ పండుగ జరుపుకుంటారు.

ఈస్టర్ పండుగ సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధావనమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

----------------------------

చోరీకి గురైన 77 లక్షల 18 వేల రూపాయలు విలువైన 454 సెల్ ఫోన్లను కాకినాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని జిల్లా పోలీస్  కార్యాలయంలో నిన్న బాధితులకు ఎస్పీ బిందుమాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..  ఇప్పటివరకూ 9 విడతల్లో 2 వేల 551 ఫోన్లను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో సొంతూళ్లకు, విహారయాత్రలకు వెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారమిస్తే....తగు జాగ్రత్తలు తీసుకుని చోరీలు జరగకుండా అడ్డుకుంటామని ఎస్పీ తెలియజేస్తూ...

..వాయిస్ .. 30 సెకన్లు

----------------------------

వ్యవసాయ, ఉద్యాన రంగాలలో డ్రోన్ టెక్నాలజీని అవలంబించడం వలన శ్రమతో పాటు ఖర్చును 70 శాతం వరకు తగ్గించవచ్చునని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. అమలాపురం కలెక్టరేట్లో వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై రైతు గ్రూపు కన్వీనర్లకు బ్యాంకర్లకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 35 రైతు గ్రూపులు డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై మక్కువ చూపుతున్నారని తెలిపారు. డ్రోన్లు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్క డ్రోన్ ఖరీదు  9 లక్షల 80 వేలు కాగా రైతుకు 80 శాతం సబ్సిడీతో డోన్ వస్తుందని వెల్లడించారు.

----------------------------

వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి – చర్లపల్లి మధ్య వన్ వే స్పెషల్ ట్రైన్‌ను ఈరోజు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే డివిజన్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలో ఈ రైలు సాయంత్రం 4 గంటల 55 నిమిషాలకు బయలుదేరుతుంది. తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట జంక్షన్, జనగాం స్టేషన్ల మీదుగా చర్లపల్లి చేరుకునే ఈ రైలు విజయవాడ జంక్షన్‌కు ఆదివారం రాత్రి 11 గంటలకు వస్తుంది.

---------------------------

ప్రపంచ వినోద పరిశ్రమకు కేంద్రంగా మారేందుకు భారత్ సిద్ధమవుతోంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ – "వేవ్స్" సదస్సు మే 1 నుండి 4వ తేదీ వరకూ ముంబైలో జరగనుంది. ఇది మీడియా రంగానికి సంబంధించిన ఒక సదస్సుగా మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంటెంట్ సృష్టికర్తలు, రూపకర్తలు ఎలా నిమగ్నమవుతారో పునర్ నిర్వచించనుంది. ప్రపంచ వినోద వేదికల కోసం, కంటెంట్ సృష్టికర్తల వ్యవస్థ కోసం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత ప్రాచుర్యం పొందుతోంది

ప్రోమో..

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 26 సెకన్లు....

=====================